క్లుప్తంగా

కాలుష్య రహిత సమాజానికి కృషిచేద్దాం


అవగాహన కల్పిస్తున్న అరుణ్

శ్రీకాళహస్తి: కాలుష్య రహిత సమాజానికి కృషిచేద్దామని న్యాయవాది అరుణ్ అన్నారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్, రాష్ట్ర, జిల్లా, మండల న్యాయ సేవాధికారి ఆదేశాల మేరకు స్థానిక కొత్తపేటలోని పెట్రోల్ బంక్ వద్ద వాహనదారులకు కాలుష్య రహిత సమాజంపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ వాహనాలు ఎక్కువగా వినియోగించకుండా నడకను ఎంచుకుందామని తెలిపారు. దీని వల్ల కాలుష్యాన్ని నివారించవచ్చన్నారు. పారా లీగల్ వలంటీర్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి


మాట్లాడుతున్న దినేష్‌రెడ్డి

బుచ్చినాయుడుకండ్రిగ: మహిళలు ఆర్థికంగా ఎదిగితే కుటుంబం బాగుంటుందని, స్వయం సహాయక సంఘాలను మండల సమాఖ్య సభ్యులు బలోపేతం చేయాలని ఐకేపీ ఏరియా కార్యదర్శి దినేష్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండల ఐకేపీ కార్యాలయంలో మండల సమాఖ్య సభ్యుల సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాల అభివృద్ధికి సున్నావడ్డీ రుణాలు, తక్కువ వడ్డీకి స్త్రీనిధి రుణాలను అందిస్తుందని, ఈ రుణాలతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నారు. బ్యాంకు రుణాలను సకాలంలో చెల్లించి, పరపతిని పెంచుకోవాలని సూచించారు. రుణాల చెల్లింపులో వెనుకబడిన గ్రూపులపై ప్రత్యేక దృష్టిని పెట్టాలని ఏపీఎం ఇందిరమ్మను ఆదేశించారు. సీసీ జగదీష్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి చేయూత


నగదును అందజేస్తున్న కిషోర్‌రెడ్డి

ఏర్పేడు: మండలంలోని కందాడు ఎస్సీ కాలనీలో మృతుడి కుటుంబానికి బుధవారం వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్ రెడ్డి నగదును అందించి చేయూతనిచ్చారు. కందాడు ఎస్సీ కాలనీకి చెందిన పారి అశోక్(30) ఈనెల1న రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సూచనల మేరకు గున్నేరి కిషోర్‌రెడ్డి గ్రామానికి వెళ్లి మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించి రూ.10 వేల నగదును అందజేశారు. మాజీ సర్పంచ్ వీర రాఘవరెడ్డి, నేతలు పారి నాగరాజు, పారి యల్లయ్య, దాము, కమలాకర్, సాంబ, వెంకటేష్, వంశీ పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ


బాధ్యతలు స్వీకరించిన వెంకట నరసింహం

బుచ్చినాయుడుకండ్రిగ: మండల ఎస్ఐగా వెంకట నరసింహం బుధవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న మంజునాథరెడ్డి సీఐగా పదోన్నతిపై బదిలీ కావడంతో తిరుపతిలో ట్రాఫిక్ ఎస్ఐగా పనిచేస్తున్న వెంకట నరసింహం బదిలీపై వచ్చారు. ఇసుక అక్రమ రవాణాను, మద్యం బెల్టుషాపులు నియంత్రించి, శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా చూస్తానని ఆయన తెలిపారు.

విద్యార్థినులకు యూనిఫాం పంపిణీ


యూనిఫాం అందజేస్తున్న నందకిషోర్

వరదయ్యపాళెం: మండల కేంద్రంలోని హైస్కూల్‌లో కొత్తగా ఏర్పాటైన హైస్కూల్ ప్లస్ విద్యార్థినులు 40 మందికి అంబూరుకు చెందిన నందకిషోర్ యూనిఫాం వితరణగా ఇచ్చారు. బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎంపీసీ, బైపీసీ గ్రూపులకు చెందిన విద్యార్థినులకు యూనిఫాం అందజేశారు. క్రమశిక్షణతో ప్రతి విద్యార్థిని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. హెచ్ఎం రమణయ్య, ఉపాధ్యాయులు వాణి, గోకుల కృష్ణ, త్రిమూర్తి, శ్రీధర్, రవి, బందిల కుమార్, రుద్రయ్య పాల్గొన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

రేణిగుంట: స్థానిక వడ్డిమిట్ట, శివకుమార్ నగర్‌లలో శుక్రవారం సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి పాల్గొంటారని ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి తెలిపారు. ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అధికారులు తప్పక హాజరు కావాలని కోరారు.

పండుగలా కొత్త పింఛన్ల పంపిణీ

నాగలాపురం: స్థానిక పంచాయతీ కార్యాలయంలో బుధవారం సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతులమీదుగా కొత్తగా మంజూరైన పింఛన్లను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో 173 మందికి కొత్త పింఛన్లు మంజూరు చేశామన్నారు. పేదలకు జగనన్న ఎప్పుడూ తోడుగా ఉంటారని, జగనన్నను మళ్లీ ఆశీర్వదించి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. మండల కన్వీనర్ అపరంజిరాజు, సర్పంచ్ సుధ, ట్రేడ్ యూనియన్ చైర్మన్ ఎస్.ఎమ్ సురేష్, ఎంపీపీ సింధు, మండల సచివాలయ కన్వీనర్ మోహన్ మొదలియార్, వైస్ ఎంపీపీ కుమారి, వైస్ ఎంపీపీ జాయిస్ ధానవేల్, టౌన్ ప్రెసిడెంట్ ఎల్.సురేష్, స్కూల్ చైర్మన్ దేశన, దేశప్పన్, వార్డు మెంబర్ ఉదయకుమార్, చిరంజీవి, ముత్తు, సోషల్ మీడియా ప్రతినిధి ఈశ్వర్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్ల మంజూరు..

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని అర్హులందరికీ పింఛన్లు మంజూరు అయ్యాయని వైఎస్సార్‌సీపీ తిరుపతి పార్లమెంట్ జిల్లా బీసీ సెల్ కార్యదర్శి, గ్రామ ఉపసర్పంచ్ మునిరాజ తెలిపారు. ఆయన బుధవారం బుచ్చినాయుడుకండ్రిగలోని గ్రామ సచివాలయంలో ఎంపీడీఓ నరసింహారావు, సర్పంచ్‌లు వెంకటమ్మ, జనార్దన్‌లతో కలిసి కొత్తగా మంజూరైన 30 మందికి పింఛన్లు పంపిణీ చేశారు. మండలంలో 239 కొత్త పింఛన్లు మంజూరయ్యాయని తెలిపారు. అదేవిధంగా అన్ని గ్రామాల్లోనూ కొత్త పింఛన్లను పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ నేతలు అజయ్‌కుమార్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, గ్రామ కార్యదర్శి ఇందిరమ్మ పాల్గొన్నారు.

ఏర్పేడు: మండలంలో బుధవారం పండుగలా నూతన పింఛన్లను పంపిణీ చేశారు. ఏర్పేడు మండలానికి సెప్టెంబర్ నెలకు కొత్తగా 145 పింఛన్లు మంజూరయ్యాయి. పాతవీరాపురం, ఇసుకతాగేలి, మాధవమాల, మడిబాక పంచాయతీలలో ఆయా సర్పంచ్‌లు మంజుల, గురవమ్మ, బల్కిస్‌బేగం, చెంగల్రాజు ఆధ్వర్యంలో పింఛన్లను అందజేశారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గురవారెడ్డి, ఎంపీటీసీ కృష్ణవేణి, పార్టీ మండల అధికార ప్రతినిధులు కందాటి ప్రభాకర్‌రెడ్డి, సయ్యద్ కరీముల్లా, నేతలు చెంబేటి మునిరత్నంరెడ్డి, మోహన్‌రెడ్డి, దామోదరరెడ్డి పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి: వేడం సచివాలయ పరిధిలో కొత్తగా మంజూరైన పింఛన్లను బుధవారం సర్పంచ్ పుట్టం రెడ్డి బాలిరెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో కన్వీనర్ మాతయ్య, నేతలు పాల్గొన్నారు.


నాగలాపురం: కొత్త పింఛన్లను అందజేస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం


బీఎన్ కండ్రిగలో పింఛన్ల అందజేత


పాతవీరాపురంలో పంపిణీ చేస్తున్న పింఛన్లు


వేడంలో పింఛన్ల పంపిణీ

సంక్షేమ ప్రదాత జగనన్న


లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

శ్రీకాళహస్తి: సంక్షేమ ప్రదాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. బుధవారం శ్రీకాళహస్తి మండలం దొమ్మరపాళెం, ముద్దుమూడి, దొడ్లమిట్ట, మంగళపురి గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. పూల వర్షంతో క్రేన్ ద్వారా భారీ గజమాలతో ఘనస్వాగతం పలికారు. ఇంటింటికీ ఎమ్మెల్యే వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని లబ్ధిదారులకు వివరించి బుక్‌లెట్లను అందజేశారు. సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హత ఉండి పథకాలు అందని లబ్ధిదారులకు వెంటనే పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. సంక్షేమ పాలన అందిస్తున్న జగనన్నను ఆశీర్వదించి మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలన్నారు.


ఎమ్మెల్యేకు గజమాలతో స్వాగతం

అనంతరం డప్పు కళాకారులకు ఆయన నూతనంగా మంజూరైన పింఛన్లను అందజేశారు. జెడ్పీటీసీ వెంకటసుబ్బారెడ్డి, సర్పంచులు నలుగురి రవిశేఖర్, భాగ్యశ్రీ, నేతలు ఆనంద్, గుండుమల్లి గురవయ్య, రమేష్, పుల్లయ్య, పోరుషోత్తం, సురేస్, పెంచులయ్య, వసంత, ప్రవీణ్, భాస్కర్, కోటి, వెంకటేష్, మహేష్, సతీష్, గోవర్ధన్ పాల్గొన్నారు.

గడప గడపలో వైద్యసేవలు అందిస్తాం

కేవీబీపురం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఫ్యామిలీ డాక్టర్‌ను అందుబాటులో ఉంచుకుని ఇకపై ప్రతి గడపకు వెళ్లి వైద్యసేవలను అందిస్తామని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. ఎంపీడీఓ రామచంద్ర అధ్యక్షతన బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై అధికారులు, వైద్య సిబ్బందికి అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని 39 పంచాయతీల్లో వైద్య సేవలను విస్తృతం చేస్తూ కోవనూరు, కేవీబీపురం పీహెచ్‌సీలోని సిబ్బందిని రెండు భాగాలుగా విభజించి ప్రతిరోజూ వైద్యసేవలు అందిస్తామని తెలిపారు. బృందాలకు ఎంపీడీఓ రామచంద్ర, తహసీల్దార్ శ్రీదేవి చైర్మన్‌గా వ్యవహరిస్తారని జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా గ్రామాల్లో (విలేజ్ హెల్త్ సెంటర్‌లో) అందుబాటులో ఉన్న పరీక్షలపై అవగాహన కల్పిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇందుకుగాను సబ్‌సెంటర్లను సిద్ధం చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. కార్యక్రమంలో భాగంగా కార్యకర్తలు, నాయకులకు ఉచిత సేవలను అందిస్తూ డెమో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గవర్ల కృష్ణయ్య, నేతలు నందకుమార్, లాలు బాబుయాదవ్, పీహెచ్‌సీ వైద్యులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.


ఆరోగ్య సురక్షపై మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిమూలం

కీర్తి కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ రూ.5 లక్షలు

పిచ్చాటూరు: అవయవాల దానంతో ఏడుగురి ప్రాణాలు కాపాడిన కీర్తి కుటుంబానికి జగనన్న ప్రభుత్వం రూ.5 లక్షలు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వెల్లడించారు. బుధవారం పిచ్చాటూరులో ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.5 లక్షలు మంజూరు చేసినట్లు సీఎంఓ నుంచి ఫోన్ ద్వారా తనకు సమాచారం అందిందన్నారు. పిచ్చాటూరు మండలం రామాపురం దళితవాడకు చెందిన కీర్తి రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్ డెడ్ అయి తన అవయవాల దానంతో ఏడుగురి ప్రాణాలు కాపాడింది. అదే రోజు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్థానిక అధికారులు, కలెక్టర్ వెంకటరమణారెడ్డి ద్వారా ముఖ్యమంత్రి కార్యాలయానికి నివేదిక పంపారు. సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.5 లక్షలు మంజూరు చేస్తూ కీర్తి ఫైల్‌పై ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంతకం చేశారన్నారు. గురు లేదా శుక్రవారాల్లో బాధిత కుటుంబానికి చెక్కును అందించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.


కీర్తి (ఫైల్)

అంబేడ్కర్ కమ్యూనిటీ షెడ్ నిర్మాణానికి భూమిపూజ

సత్యవేడు: అంబేడ్కర్ కమ్యూనిటీ షెడ్ నిర్మాణానికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం భూమిపూజ చేశారు. బుధవారం రెవెన్యూ అధికారులు కేటాయించిన తెలుగంగ స్థలంలో ఎమ్మెల్యే తహసీల్దార్ షేక్ జరీనాబేగం, ఎంపీడీఓ చంద్రశేఖర్‌తో కలిసి భూమి పూజ నిర్వహించారు. సర్వే నంబర్ 352–8లో 50 సెంట్ల భూమిని ప్రభుత్వం 2029లో అంబేడ్కర్ భవనానికి కేటాయించింది. అయితే ఈ స్థలంపై టీడీపీ నాయకుడు ఆ స్థలం తనదేనంటూ కోర్టులో రిట్ పిటిషన్ వేశారు. కొద్దిరోజుల క్రితం కోర్టులో ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వచ్చింది. ఈనేపథ్యంలో స్థల వివాదం తొలగిపోవడంతో సత్యవేడులో అంబేడ్కర్ కమ్యూనిటీ షెడ్ నిర్మాణానికి బుధవారం భూమిపూజ నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గంగ స్థలం వివాదం ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పురావడం ఆనందదాయకం అన్నారు. ఇదే ప్రాంతంలో అంబేడ్కర్ భవనం, కమ్యూనిటీ హాలు, సమీపంలో టీటీడీ కల్యాణ మండపం త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. మండల కన్వీనర్ కే. సుశీల్‌కుమార్‌రెడ్డి, సురుటుపల్లి ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి, మండల సచివాయ కన్వీనర్ బి. సోమశేఖర్, అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు బందెల బాలయ్య, అంబేడ్కర్ సంఘ ఉపాధ్యక్షుడు మాణిక్యం, కార్యదర్శి రమణ, ట్రెజరర్ ఈ. గోవిందస్వామి, ఎంఈఓ రవి, ఏఈ దేవిప్రసాద్, ఆర్ఐ కిరణ్, సర్వేయర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం

సిపాయి భరోసా పంపిణీ

రేణిగుంట: మండలంలోని వెంకటాపురం పంచాయతీ చెంగారెడ్డిపల్లి ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో మృతిచెందిన దామోదర్‌రెడ్డి కుటుంబానికి బుధవారం ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం సిపాయి భరోసాను పంపిణీ చేశారు. 40 రకాల నిత్యావసర సరుకులతో కూడిన కిట్‌ను అందజేశారు. డాక్టర్ బాబు, బలరాం రెడ్డి, దామోదర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రఘునాథరెడ్డి, మునిరత్నంరెడ్డి, చెంచయ్య పాల్గొన్నారు.


సిపాయి భరోసా పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం

సమస్యల పరిష్కారానికి పెద్దపీట

రేణిగుంట: ప్రజాసమస్యల పరిష్కారానికే పెద్దపీట వేస్తున్నామని రేణిగుంట ఎంపీపీ కలపాటి హరిప్రసాద్‌రెడ్డి తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద బుధవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. పలు శాఖలకు సంబంధించి మండలంలో అయా గ్రామాల్లో ఉన్న సమస్యలను సర్పంచులు, ఎంపీటీసీలు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఎంపీపీ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో రాజకీయాలకు తావు లేకుండా నవరత్న సంక్షేమ పథకాలను పేదలకు అందిస్తున్నారన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి నిత్యం పేదలకు అందుబాటులో ఉంటూ తన దృష్టికి ఏ సమస్య తీసుకెళ్లినా తక్షణమే స్పందించి పరిష్కారం చూపుతున్నారన్నారు. అనంతరం మండలంలో వివిధ శాఖల ద్వారా జరిగిన అభివృద్ధిని అధికారులు వివరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు సుజాత, భారతి, సింగిల్‌విండో అధ్యక్షుడు గణేష్‌రెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి

ముక్కంటిని దర్శించుకున్న ఏలూరు మేయర్


షేక్ నూర్జహాన్‌ను సత్కరిస్తున్న అంజూరు తారక శ్రీనివాసులు

శ్రీకాళహస్తి: జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని బుధవారం ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ షేక్ నూర్జహాన్ కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయ దక్షిణ గోపురం వద్ద పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు.

తిరుపతికి వెళ్లి పింఛన్ అందజేత


తిరుపతిలో కృష్ణయ్యకు పింఛన్ అందజేస్తున్న సర్పంచ్ మురుగేశం

నారాయణవనం: మండలంలోని భీమునిచెరువుకు చెందిన కృష్ణయ్య గతవారం రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడి తిరుపతి రమాదేవి ఆస్పత్రిలో అత్యవసర చికిత్స పొందుతున్నాడు. డప్పు కళాకారుడైన కృష్ణయ్యకు పింఛన్ మంజూరైంది. బుధవారం భీమునిచెరువు సర్పంచ్ మురుగేశం, కార్యదర్శి కిషోర్, వెల్ఫేర్ అసిస్టెంట్ మల్లీశ్వరి తిరుపతికి వెళ్లి కృష్ణయ్యకు రూ.3వేలు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. అత్యవసర సమయంలో ఖర్చులకు కొండంత బలాన్ని ఇచ్చిందని కృష్ణయ్య కుటుంబసభ్యులు తెలిపారు.

మట్టి వినాయకులనే పూజిద్దాం

శ్రీకాళహస్తి: మట్టి వినాయకులనే పూజిద్దామని యువనేస్తం అసోసియేషన్ అధ్యక్షుడు మునిశేఖర్ అన్నారు. అబ్బాబట్లపల్లి ఎస్టీకాలనీలో యువనేస్తం ఆధ్వర్యంలో మట్టి వినాయకుల తయారీ ప్రక్రియ జరిగింది. వినాయక ప్రతిమలను పేదలకు పంపిణీ చేస్తామని ఆయన అన్నారు. వినోద్, నాగమణి, మునెమ్మ పాల్గొన్నారు.

వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లతో ఆరోగ్యం


సమావేశంలో మాట్లాడుతున్న రత్నమ్మ

ఏర్పేడు: ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లతో పిల్లలు, గర్భవతులు, బాలింతలకు ఆరోగ్యం కలుగుతుందని అంగన్‌వాడీ సూపర్ వైజర్ రత్నమ్మ అన్నారు. బుధవారం పల్లం ఎస్సీ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించారు. ప్రజాప్రగతి ట్రస్ట్ మండల కన్వీనర్ చంద్రశేఖర్, అంగన్‌వాడీ కార్యకర్తలు సుమతి, రాజేశ్వరి, చెంచమ్మ పాల్గొన్నారు.

నేటి నుంచి స్కూల్ గేమ్స్ ఎంపికలు

శ్రీకాళహస్తి: మండల పరిధిలో గురువారం స్కూల్ గేమ్స్ ఎంపికలు నిర్వహించనున్నట్లు ఎంఈఓలు భువనేశ్వరి, బాలయ్య తెలిపారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. పట్టణంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో వివిధ పోటీలకు సంబంధిం అండర్–14, 17 విభాగాలకు ఎంపికలు గురువారం, శుక్రవారం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఎంపికలకు అర్బన్, రూరల్ పరిధిలోని 17లోపు బాలబాలికలు ఉదయం 9గంటలకు జెడ్పీ ఉన్నత పాఠశాలలో హాజరు కావాలని పేర్కొన్నారు. వివరాలకు 9985667750 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

అవనాక్షమ్మ జాతర ప్రారంభం



నారాయణవనం: నారాయణవనంలోని రత్నాంగి కోటవీధి అవనాక్షమ్మ జాతర బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ఏటా సముదాయం టీటీడీ అనుబంధ అవనాక్షమ్మ ఆలయ ఉత్సవాలకు మరువారం నారాయణవనంలోని రత్నాంగి కోటవీధిలో సెంగుందర్ కులస్తులు నిర్వహిస్తారు. ఉత్సవాల సందర్భంగా ఆలయానికి రంగులు వేసి, చలువ పందిళ్లు వేశారు. బుధవారం ఉదయం అమ్మవారికి అభిషేకం నిర్వహించి కుంకుమార్చనలు చేశారు. మహిళలు పిండి దీపాలతో గ్రామదేవతకు మొక్కులు తీర్చుకున్నారు.

జగనన్న పోషణతో సమతుల పౌష్టికాహారం


జగనన్న పోషణ మాసోత్సవం

రేణిగుంట: అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు జగనన్న పోషణ కార్యక్రమం ద్వారా సమతుల పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తున్నట్లు ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఐసీడీఎస్ సీడీపీఓ కృష్ణమంజరి ఆధ్వర్యంలో బుధవారం రేణిగుంటలో మండల స్థాయి పోషణ మాసోత్సవాలు జరిగాయి. తల్లీ, బిడ్డ సంరక్షణ కోసం తీసుకోవాల్సిన ఆహార పదార్థాల గురించి వివరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు సుజాత, భారతి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ వెంకటరత్నమ్మ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ హేమ, అంగన్‌వాడీ కార్యకర్తలు ధనమ్మ, రేవతి, రాధ, సిద్ధేశ్వరమ్మ, భారతి, ప్రభ, విజయపెంచలమ్మ, రేఖ, శాంతి పాల్గొన్నారు.

ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష

బుచ్చినాయుడుకండ్రిగ: గ్రామస్థాయిలో ఈనెల 30 నుంచి ప్రభుత్వం ప్రారంభించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని అధికారులను ఎంపీడీఓ నరసింహారావు ఆదేశించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో బుధవారం ఆయన జగనన్న ఆరోగ్య సురక్షపై సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామ కార్యదర్శుల ఆధ్వర్యంలో వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య విషయాలపై సర్వే నిర్వహిస్తారన్నారు. ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి టోకెన్లు జారీ చేసి, ఈనెల 30 నుంచి ప్రారంభమయ్యే జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల్లో వారికి స్పెషలిస్ట్ వైద్యులు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా చికిత్స చేసి మందులు అందిస్తారని తెలిపారు. ఆరోగ్య తీవ్రత ఉన్న వారిని గుర్తించి ఉచితంగా కార్పొరేట్ వైద్యశాలల్లో వైద్యం అందిస్తారని చెప్పారు. ఎంపీపీ మేకల సుబ్బలక్ష్మి, వైద్యాధికారి దివాకర్, సీహెచ్ఓ వెంకటేష్, ఎంఎల్ఓ ప్రసాద్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ

నాణ్యమైన పంట సాగుతో అధిక లాభాలు

నారాయణవనం: మార్కెటింగ్ డిమాండ్ ఉన్న నాణ్యమైన రకం పంట సాగుతో రైతులు మంచి లాభాలను గడించే అవకాశం ఉంటుందని వ్యవసాయశాఖ సంచాలకులు లక్ష్మీదేవి అన్నారు. బుధవారం పాలమంగళం రైతు భరోసా కేంద్రంలో వరి, చెరకు సాగు రైతులతో యాజమాన్య పద్ధతులపై శిక్షణ తరగతిని నిర్వహించారు. రైతులతో ఆమె మాట్లాడుతూ అన్ని రకాల పంటలతో మెలకువలతో వ్యాపార దృక్పథంతో సాగు చేస్తే తక్కువ ఖర్చుతో అధిక లాభాలను పొందే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. సర్పంచ్‌లు సాయిరవి, ప్రేమలత, మాజీ ఎంపీపీ సుబ్బరాయశెట్టి, రాజారెడ్డి, వీఏఏఈ దివ్య పాల్గొన్నారు.


రైతులతో మాట్లాడుతున్న లక్ష్మీదేవి

ఆయుష్మాన్‌భవతో ఆరోగ్యకర సమాజం

వరదయ్యపాళెం: ఆయుష్మాన్‌భవతో ఆరోగ్యకర సమాజం సాధ్యమని చిన్న పాండూరు పీహెచ్‌సీ వైద్యాధికారిణి లావణ్య పేర్కొన్నారు. బుధవారం ఆస్పత్రి ఆవరణలో ఆయుష్మాన్‌భవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమ విధివిధానాలను వైద్య సిబ్బందికి తెలియజేశారు. ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు కార్యక్రమం జరుగుతుందన్నారు. స్థానిక సర్పంచ్ శ్యామల, జేసీఎస్ కన్వీనర్ చిన్నా, ఉపసర్పంచ్ మహేంద్ర, వైద్యాధికారిణి అనిత, ఎంపీహెచ్ఈఓ రవీంద్ర పాల్గొన్నారు.


చిన్నపాండూరులో మాట్లాడుతున్న డాక్టర్ లావణ్య